విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శనివారం19, ఏప్రిల్ -2025 4 పేజీలు

ఎంపీ వేమిరెడ్డి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం జరగనుంది.నెల్లూరులోని కనుపర్తిపాడు లోగల వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే రక్తదాన శిబిరంలో రెడ్ క్రాస్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నారాయణ హాస్పిటల్స్ మరియు నోవా బ్లడ్ బ్యాంక్ వంటి సంస్థలు పాల్గొననున్నాయి. ఈ శిబిరంలో పాల్గొని రక్త దానం చేసేందుకు ఇప్పటికే యువత స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఈ మేరకు రక్తదాన శిబిరానికి అవసరమయ్యే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది.

పి4 విధానాన్ని జిల్లా అగ్రగామిగా చేయండి :నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశం

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 పథకాన్ని అమలు చేయడంలో జిల్లాలోని పరిశ్రమలు, దాతలు, నాయకులు సహకరించి జిల్లాను ఈ పథకం అమలులో అగ్రగామిగా ఉండేలా ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ కోరారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ ముత్తుకూరు పంచాయతీని తీసుకున్నందుకై ముందుకు వచ్చిన సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో సర్వేపల్లి శాసనసభ్యులు అధ్యక్షతన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ అదాని కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం ముత్తుకూరు పంచాయతీని అభివృద్ధి చేసింది ముందుకు రావడం తనకు ఆనందంగా ఉందన్నరు. ముత్తుకూరు పంచాయతీలో ఏడిబులిటీ, శానిటేషన్, ఎడ్యుకేషన్, హెల్త్ పనులను పూర్తిస్థాయిలో కోర్టు యాజమాన్యం చేపడుతుందని ఆయన తెలిపారు. పబ్లిక్, ప్రైవేట్, ప్రభుత్వం కలిసి ఈ పథకాన్ని ముందుకు తీసుకురి వెళ్లే విధంగా ప్రభుత్వం చేపట్టిందన్నారు. కేవలం ప్రభుత్వ రంగంలోనే చేయాలంటే ఒక్కొక్క పథకానికి ఒక్కొక్క విధమైనటువంటి షరతులు ఉన్నందున సరైన సమయంలో ఆ పథకం పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోతామని ఆయన తెలిపారు. అలాగే ప్రైవేట్ రంగం లో అయితే ఏదైనా ఒక ప్రోగ్రాం చేపడితే అందులో ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణం నిర్ణయం తీసుకొని వెంటనే సరిచేసి చేయడంవల్ల త్వరితగతిన ఆ పనులు పూర్తవడం జరుగుతుందన్నారు. పెద్ద పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడంలో కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం సహకరిస్తున్నందున పోర్టు యాజమాన్యానికి, ముత్తుకూరు పంచాయతీకి తన వంతు సహకారాన్ని పూర్తిస్థాయిలో జిల్లా యంత్రాంగం అందిస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్ట్ రావడానికి అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు 1996 మార్చి 10న శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అప్పటినుండి కృష్ణపట్నం పోర్టు పనులు నిదానంగా జరిగిన అనంతరం

పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు చేయడం జరిగిందన్నారు. కృష్ణపట్నం పోర్టు నిర్మాణాన్ని చేపట్టిన కంపెనీ యజమాని తన చిన్న కుమారుడి వివాహం సందర్భంగా కృష్ణపట్నం పోర్టు పరిధిలోని పేదవారి కోసం సుమారు పదివేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ముత్తుకూరు పంచాయతీ 16 వేల ఓట్లు, సుమారు 20వేల జనాభా కు పైగానే ఉన్న పెద్ద పంచాయతీ అని తెలిపారు. అదాని కృష్ణపట్నం పోర్టు ముత్తుకూరు పంచాయతీలు ఎడ్యుకేషన్, శానిటేషన్, ఎడిబులిటీ%అఱ% అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అయితే తాము ఈ ప్రాంతంలో స్పోర్ట్స్ కొరకు స్టేడియం ను కూడా, స్మశానాల అభివృద్ధికి కూడా శానిటేషన్ లో భాగంగా ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. అలాగే ముత్తుకూరు హై స్కూల్ సుమారు ఐదు కోట్ల రూపాయలతో మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే ప్రభుత్వం అంగీకరించి అక్కడ ఏమేమి కావాలా అన్న విషయాలను కూడా పరిశీలించేందుకు ఒక కమిటీని కూడా నియమించి కమిటీ రిపోర్ట్ ను కూడా తీసుకోవడం జరిగిందన్నారు . ఈ స్కూల్ పూర్తయితే ఈ ప్రాంతంలో ప్రైవేట్ స్కూళ్లకు కూడా విద్యార్థులు వెళ్లే పరిస్థితి ఉన్నదని అధునాతన ఫర్నిచర్ ఇక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో రెండు సిహెచ్ సిలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని వీటన్నింటిలో పూర్తి స్థాయిలో అవసరమైనటువంటి ఫర్నిచర్, పరికరాలు ఏర్పాటు చేసేందుకు సెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు యాజమాన్యం సుమారు 1.3 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తుందన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు వారికి అందెందుకు వారికి కనీసం ఆధార్ కార్డులు కానీ, రేషన్ కార్డులు గాని, పుట్టిన సర్టిఫికెట్లు కానీ, కుల ధ్రువీకరణ పత్రాలు కానీ లేని కుటుంబాలు తోటపల్లి గూడూరు మండలంలో 580 మంది, మండలంలో 690 మంది ఉన్నారని వీరందరిని గుర్తించి వారికి సర్టిఫికెట్లన్నీ ఇవ్వడం జరిగిందన్నారు. వెంకటాచలం మండలంలో కూడా స్పెషల్ డ్రైవ్ ఈనెల 21 నుంచి 27 వరకు నిర్వహించి ఆ మండలంలోని గిరిజన కాలనీలో ఉండే గిరిజనులకు పై సర్టిఫికెట్లను అందజేస్తామన్నారు. అలాగే ముత్తుకూరు మండలంలో డిగ్రీ కాలేజీ కూడా ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ను కోరున్నట్టు, అలాగే సర్వేపల్లి నియోజకవర్గంలో పరిశ్రమంలో అధికంగా ఉన్నమున ఈ ప్రాంతంలో ఈహెచ్ఎస్ హాస్పిటల్ ను కూడా ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం బూడిద చెరువు కట్ట తెగి ఆ బూడిద చుట్టుపక్కల పంట పొలాల్లోకి వెళ్లడం జరిగిందని, ఆ సెల్టును రైతులు తొలగించుకుంది 26 మందికి 42 లక్షల రూపాయల చెక్కులు అందజేయడం జరిగింది అని తెలిపారు. అలాగే తీపి గూడూరులో కూడా కొందరు రైతులు ఉన్నారని వారికి కూడా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం సభ ప్రాంగణంలో కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం తో కలిసి జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు మొక్కలు నాటారు. అలాగే శానిటేషన్ కార్యక్రమాన్ని

2

టీం వర్క్ తో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

జిల్లా ప్రత్యేక అధికారి ఎన్.యువరాజు పిలుపు

విశాలాంధ్ర - నెల్లూరు (కలెక్టరేట్): వినూత్న ఆలోచనలు, టీం వర్క్తో జిల్లా అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని,జిల్లా లోని వనరులను, ప్రజావసరాలను గుర్తించి అన్ని స్థాయిల్లోని డేటాను అనుసంధానం చేసి జిల్లాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి డా. ఎన్.యువరాజ్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు నియమించిన జిల్లా ప్రత్యేక అధికారి, పరిశ్రమలు, వాణిజ్య శాఖల కార్యదర్శి యువరాజ్ శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ వివిధ రంగాల్లో జిల్లా ప్రగతిని ఆయనకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి యువరాజ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలన ద్వారా మాత్రమే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, కిందిస్థాయిలో అధికారులు చేసిన ప్రయోగాల ద్వారా మాత్రమే ఉన్నతంగా తీర్చిదిద్దుతాయన్నారు. జిల్లాలోని అధికారులతో స్ట్రాటజిక్ కోర్ గ్రూప్ ను తయారుచేసి ప్రజావసరాలను తెలుసుకొని, అందుబాటులో ఉన్న వనరులతో జిల్లాను అన్ని రంగాల్లో అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు

2

ఉపాధిహామీ పనుల్లో భారీగా అవినీతి.?

సామాజిక తనిఖీ ప్రజావేదికలో అధికారుల వెల్లడి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని 21 పంచాయతీలలో ఏప్రిల్ 1, 2023 నుండి మార్చి 31, 2024 వరకు జరిగిన ఉపాధిహామీ పనులపై సామాజిక బృందం తనిఖీలు చేసింది. మండలంలో 1,216 పనులకు 14.70 కోట్లు మంజూరు చేసింది. గురువారం నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో 2,0,5,049 లక్షలరూపాయలు అవినీతి జరిగినట్లు డ్వామా పీడీ గంగా భవాణి వెల్లడించారు. అమ్మపాలెంలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో 32,601 రూపాయలు, అంకభూపాలాపురం పంచాయతీలో 13,225 రూపాయలు, అయ్యవారిపల్లి పంచాయతీలో 25,103 రూపాయలు, బడేవారిపాలెం పంచాయతీలో 976 రూపాయలు, చుండి పంచాయతీలో 75,732 రూపాయలు, కాకుటూరు పంచాయతీలో 1,350 రూపాయలు, కొండసముద్రం పంచాయతీలో 1,000 రూపాయలు, కొండారెడ్డిపాలెం పంచాయతీలో 500 రూపాయలు, నలదలపూరు పంచాయతీ 180 రూపాయలు, నేకునాంపురం పంచాయతీలో 17,914 రూపాయలు, నూకవరం పంచాయతీలో 20,363 రూపాయలు, పోకూరు పంచాయతీలో 2,100 రూపాయలు, పోలినేని చెరువు పంచాయతీలో 2,500 రూపాయలు, పోలినేనిపాలెం పంచాయతీలో 2,032 రూపాయలు, శాఖవరం పంచాయతీ లో 5,212 రూపాయలు, సమీర్ పాలెం పంచాయతీలో 810 రూపాయలు, సింగమనేనిపల్లి పంచాయతీలో 541 రూపాయలు, వలేటివారిపాలెం పంచాయతీలో 1,620 రూపాయలు, జెడ్

ఉప్పలపాడు పంచాయతీలో 1,290 రూపాయలు అవినీతి జరిగినట్లు సామాజిక బృందం సభ్యులు తెలిపారు. ఈ రికవరీ సొమ్ము మొత్తాన్ని ఆయా గ్రామాలకు సంబంధించిన పీల్డ్ అసిస్టెంట్‌లు, టీఏల నుంచి రికవరీ చేయాలని సంబంధిత అధికారులను పీడీ గంగా బావాణి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి డి.విజయలక్ష్మి, ఎంపిడిఓ నరేంద్ర దేవ్, సర్పంచ్ సాదు శ్రీలత, ఏపీఢీ బాబూరావు, ఎస్ఆర్‌పీ ఆవులయ్య ఏపీఓలు ఉమామహేష్, సమీర్ బాషా, దయాసాగర్, ఈసీ వంశీ, టీఏలు, మాలకొండయ్య, ప్రసాదు, నాగార్జున, చిన్నయ్య, మాలకొండయ్య, సీఓలు మధు, బాషా, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

పి4 విధానాన్ని జిల్లా అగ్రగామిగా చేయండి :నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

కూడా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదాని కృష్ణపట్నం పోర్ట్ సీఈవో జగదీష్ పటేల్, రాష్ట్ర పరిశ్రమల శాఖ చైర్మన్ కృష్ణయ్య, ఆర్డీవో నాగ సంతోష్ అనూష , డ్వామా పిడి. గంగాభవాని, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నీలం మల్లికార్జున యాదవ్, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, బోలిగర్ల శ్రీనివాసులు, సుంకర శ్రీనివాసులు, షఫీ ఉల్లా, మునుకూరు మురళీధర్ రెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డి, పేర్నాటి రామ్మోహన్ రెడ్డి, కొత్తపల్లి రమేష్ కుమార్, సతీష్ నాయుడు, భాస్కర్ రెడ్డి, దీనయ్య, కోదండ రామయ్య, శివకృష్ణ, కాంతారావు, రమష్, నక్క మోహన్ రావు, దాసరి రమేష్, శోభన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కృషి చేయాలన్నారు. నేటి ఆధునిక సమాజంలో వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని సేకరించడం సులువని, దానిని క్రోడీకరించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. అద విధంగా టూరిజం పరంగా జిల్లాను అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలు, బీచ్, ఇతర ప్రముఖ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ టూరిజం ప్యాకేజీ నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నేటి యువత ట్రెక్కింగ్ చేసేందుకు ఆసక్తిగా ఉన్న దృష్ట్యా, అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్ కు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళలు ఎంటర్ప్రెనుర్స్ గా మారేందుకు తోడ్పాటు అందించాలన్నారు. అలాగే జిల్లా జిడిపి పెరిగేందుకు సర్వీస్ సెక్టార్ లోని అగ్రికల్చర్, హార్టికల్చర్ తదితర రంగాల్లో వృద్ధి సాధించాలన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు చేయూతనిస్తూ, వెనుకబడిన వాటిని ప్రోత్సహించాలన్నారు.టిడ్కో గృహాలలో ఎక్కువ మందిని చేరేవిధంగానూ,వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలు రొటీన్ గా చేసే ఉత్పత్తులు కాకుండా కొత్తవాటిపై దృష్టి పెట్టేవిధంగా మెప్మా అధికారులు కృషి చేయాలన్నారు. స్కూల్ హెల్త్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలికలు రక్తహీనత లేకుండా చేయవచ్చునన్నారు.పేదలకు ఉపాధి, భూగర్భ జలాలు పెంచే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. పథకాలు సమర్థవంతంగా అమలు చేయుటకు అధికారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ , డిఆర్ఓ ఉదయ భాస్కరరావు, ఆర్డీవోలు అనూష, వంశీ కృష్ణ, పావని, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బస్టాండ్ ఆక్రమణకు గురి..పట్టించుకోనేవారేరి.?

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైనకలువాయి బస్టాండ్ సెంటర్ ఆక్రమణ కు గురవుతుంది, పట్టించుకునే నాధుడే కరువయ్యారు రోజుకి వేల మందితో ప్రయాణికులతో రద్దీగా ఉండే కలువాయి బస్టాండ్ చిన్నపాటి వర్షాలు పడితేనే బస్టాండ్ సెంటర్ అంతా చెరువులను తలపించే విధంగా మారుతున్నాయి, ఆక్రములకు గురవుతున్న, పంచాయతీ పాలకులు మాత్రం అ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం విడ్డూరంగా ఉంది, ఉదాహరణకి రెండు మూడు రోజుల నుండి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రోడ్డుపై వర్షపు నీరు నిలబడడంతో వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఇది ఇలా ఉంటే , కలువాయి పంచాయతీ అక్రమ కట్టడాలు కడుతున్న, మాకేం సంబంధం లేనట్టు ,విద్యుత్తు మీటర్లకు కూడా, పంచాయతీ వారు పర్మిషన్ ఇచ్చినట్లు తెలుస్తుంది, అయితే గతంలో రోడ్డుపై నీరు నిలవకుండా నిధులు ఖర్చుపెట్టి నీరు పోయే వీలుగా శాశ్వత మార్గం చూపించిన, అక్రమణ కు గురి వడంతో నీరు రోడ్లపై నిలబడుతున్నాయి, అదేవిధంగా దీనిపై గ్రామ ప్రజలు, ప్రయాణికులు, పాదచారులు, వాహనదారులు, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి ,శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నారు.

వక్ఫ్ సవరణ చట్టాలపై నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-ఉదయగిరి : కేంద్ర ప్రభుత్వం నూతనంగా వక్ఫ్ ఆస్తులపై సవరణ చట్టం చేయడాన్ని నిరసిస్తూ స్థానిక పట్టణంలో శుక్రవారం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది ర్యాలీ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి పెద్ద మసీద్ ప్రాంగణము వరకు జరిగింది ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ముస్లింలపై కక్షకట్టి వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు అందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మద్దతు తెలపడం అన్నారు మతసామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్న వ్యక్తి సవరణ వక్ఫ్ చట్టం రద్దు చేయాలని లేకపోతే పోరాటాలు సాగిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు షేక్ దస్తగిరి అహ్మద్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు అడ్వకేట్ కె.వి శేషారెడ్డి డాక్టర్ సుధాకర్ రెడ్డి వర్క్ బోర్డు సుభాన్ మైనార్టీ నాయకులు సయ్యద్ సమీ జిల్లా ఉద్యమ నాయకులు డాక్టర్ వేణుగోపాల్ తెదేపా మైనార్టీ నాయకులు షేక్ రియాజ్ జిల్లా కో ఆప్షన్ నెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్ సిపిఎం మండల నాయకులు కాకు వెంకటయ్య గ్రామపంచాయతీ ఉపాధ్యక్షులు షేక్ ముత్తుజా హుస్సేన్ ప్రజా సంఘాల నాయకులు ఇతరులు పాల్గొన్నారు

డాక్టర్ సోదరుల సేవలు అమూల్యమైనవి

– రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్

విశాలాంధ్ర – దగదర్తి : డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ పామూరు శివప్రసాద్ సోదరులు సమాజానికి అమూల్యమైన సేవలు అందిసున్నారని కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం తమ తల్లి పామూరు ఉమా 5వ వర్ధంతిని పురస్కరించుకొని డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శివప్రసాద్, పామూరు రాజా లు శ్రీధర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పామూరు విశ్వనాధం, ఉమ దంపతులు చిన్న గ్రామంలో కష్టపడి వ్యవసాయం చేస్తూ తమ కుమారులు శ్రీధర్, శివప్రసాద్ లను మెడిసిన్ లో, రాజాను ఫార్మసీ లో మాస్టర్ డిగ్రీలు చదివించారని అన్నారు. తల్లితండ్రుల స్ఫూర్తితో డాక్టర్ శ్రీధర్ సోదరులు, పట్టణంలో మంచి వైద్యులుగా పేరు తెచ్చుకోవడతో పాటు, పేద ప్రజలకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని అన్నారు. డాక్టర్ శ్రీధర్ రెడ్ క్రాస్ తలసేమియా ఆసుపత్రికి గౌరవ వైద్యాధికారిగా, పాలకమండలి సభ్యునిగా సేవలు అందిస్తున్నారని వివరించారు. తమ తల్లి స్మారకంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని రవికుమార్ పేర్కొన్నారు. ఈ శిబిరం డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఝాన్సీ దంపతులతో పాటు 36 మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు డాక్టర్ శ్రీధర్ తండ్రి పామూరు విశ్వనాథం, పామూరు కామేశ్వరయ్య – కామాక్షమ్మ దంపతులు ప్రశంసాపత్రాలు, పండ్లు అందజేశారు. ముందుగా పామూరు ఉమా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఏ మధుసూదన్ రావు, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, యస్కె అబ్దుల్ నయీమ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నూతన గదుల ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న పెండ్యాల

విశాలాంధ్ర-వరికుంటపాడు : కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు దాతల సహకారంతో నిర్మించిన నూతన తరగతిగదులను శుక్రవారం పలువురు ప్రముఖులు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి శ్రీ గోదాదేవి, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు పెండ్యాల సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు గదుల నిర్మాణానికి సహకరించిన దాతలను, శ్రీ సరస్వతి శిశు మందిర్ నిర్వాహకులను పెండ్యాల అభినందించారు

అగ్ని ప్రమాదాల నివారణా కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా కనిగిరి రోడ్డు లో ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లో అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెట్రోల్ బంకు లో సిబ్బందికి అందరికి రానున్న వేసవిలో జరుగు అగ్ని ప్రమాదాలు, పెట్రోల్ కొట్టించుకునే వాహనం లకు దగ్గర తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా పెట్రోల్ బంకులో జరుగు ఆయిల్ ఫైర్స్ వంటి వాటిపై అవగాహన కల్పించి అలాంటి ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి టెక్సింగ్ విషెస్ వినియోగం అవగాహన చేసి అనంతరం ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ , పోస్ట్ ఆఫీస్ సెంటర్ , పామూరు బస్టాండ్ సెంటర్ లలో కరపత్రాలను అందజేశారు

కందుకూరులో దొంగల భయం

విశాలాంధ్ర -కందుకూరు : కందుకూరు పట్టణంలోని వాసవి నగర్ లో ని తాళం వేసిన ఓ ఇంట్లో చోరీ జరిగింది. 2కేజీలు వెండి దొంగిలించినట్లు బాధితుడు యేన్నమూరి నరసింహారావు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా శుక్రవారం రూరల్ ఎస్సై మహేందర్ నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.రెండు రోజుల క్రితం అదే కాలనీలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. దీంతో కందుకూరు పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

శ్రీరామ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు ప్రాజెక్టు అర్బన్ బీసెక్టార్ లోని శ్రీరామ్ నగర్ అంగన్వాడీ కేంద్రం నందు పోషణ్ పక్వాడ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ కె శర్మిష్ట ప్రకాశం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతల లో, గర్భవతులు, చిన్నారుల,లో పౌష్టికాహారం లోపాన్ని నివారించడంపై వెయ్యి రోజుల సంరక్షణ పై తగిన సూచనలు ఇచ్చారు అలాగే చిన్నారులలో పోషకాహార లోపం, బరువు తక్కువ చిన్నారులను గుర్తించి,వారికి అదనపు ఆహారం తీసుకునే విధానాన్ని తల్లులకు పలు సలహాలతో వివరించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ లక్ష్మీదేవి అంగన్వాడీ కార్యకర్తలు ఎన్ ఝాన్సీ రాణి శారదా,పద్మావతి,ఇందిరా, ఉషారాణి,ఏ అరుణ, కే అరుణ పాల్గొన్నారు

పెట్రోల్ బంకులు, ఎల్పిజీ గోడౌన్‌ల వద్ద అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: ఈ నెల 14 నుండి జరుగుతున్న అగ్నిమాపక వారోత్స వాలలో 5వ రోజు రాపూరు లోని పెట్రోల్ బంకులు, ఎల్పిజి స్టోరేజ్ గోడౌన్‌లో వద్ద మరియు ఆయిల్ వాడక ప్రాంతంల నందు అవగాహన మాక్ డ్రిల్ నిర్వహించడమైనదని ఫైర్ అధికారి వి.కుప్పయ్య తెలియజేశారు. ఫైర్ ఎస్టింగ్ విషెస్ అగ్నిమాపక పరికరాల యొక్క నిర్వాహణ వాడకం గురించి తెలియజేసి, వారి చేత చెలాయించడం జరిగిందని తదనంతరం ప్రదాన రహదారులలో మైక్ ద్వారా అగ్ని మాపక నివారణ నిర్వహణ గురించి ప్రచారం చెయుచూ కరపత్రములను, గోడ పత్రికలను పంచుతూ రోడ్‌షో నిర్వహించడం జరిగిందని వి.కుప్పయ్య తెలియజేశారు.

శ్రీరామనవమి వేడుకల్లో నాయి బ్రహ్మణుల ఉభయం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని శ్రీరామ మందిరంలో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకల్లో గురువారం నాయి బ్రాహ్మణుల ఉభయ కార్యక్రమం రాత్రి 7.30 గం లకు మల్లమ్మ గుంట నుండి ఉభయం శ్రీరామ మందిరం వరకు రాపూరు పుర వీధుల్లో హోరెత్తె మెళ తాళాలు, డోలు, సన్నాయిలతో మహిళలు ఉభయ ప్రసాదాలతో శ్రీరామ మందిరంనకు చెరుకొని అర్చకులు, కారెంచేడు వేంకటేశ్వర్లు స్వామి, రామ నాధేశ్వరశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం గోనుపల్లి గ్రామం బిసి కాలనిలో శుక్రవారం మృతి చెందిన బత్తల పెంచలయ్య పార్ధివ దేహాన్ని గోనుపల్లి స్థానికులు తెలుగు దేశం పార్టీ నాయకులు ఈగా రాజిరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి బత్తల పెంచలయ్య అంత్య క్రియలకు రూ. 5 వేలు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ కండే రమణయ్య, వడ్లపల్లి సింహాద్రి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం కేంద్రంలోని గుడ్ ఫ్రైడే సందర్భంగా అంబేద్కర్ నగర్లోని జెఎఎం చర్చి లో శుక్ర వారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించా రు. అనంతరం పాస్టర్ పీటర్ పాల్ గుడ్ ఫ్రైడే యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. అదేవిధంగా కోదండ రామాపురం లోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫ్రాంక్లిన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులుకు ఆధార్ క్యాంప్ ఏర్పాటు

విశాలాంధ్ర-మనుబోలు: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మనుబోలు మండలంలో గతవారం రోజులుగా గిరిజను లకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన మనుబోలు సచివాలయం (2)లో ఆధార్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ ఆధార్ క్యాంపును తాహసిల్దార్ సిహెచ్. సుబ్బయ్య, ఎంపిడిఓ జలజాక్షి పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలమేరకు మూడో విడతగా మనుబోలు మండలంలో ఎస్టీలకు ఆధార్ క్యాంపు ఏర్పాటు చేశామని వీరంపల్లి బెల్టు, బద్వేల్ బెల్ట్ లో ఆధార్ క్యాంపు పూర్తి అయ్యాయని శుక్రవారం మండల కేంద్రమైన మనుబోల్లో ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశామని ఇప్పటికే 62 మందిన్ని ఎన్రోల్ చేయడం జరిగిందని 403 మందికి ఆధార్ కార్డు నమోదు చేశామని 243లో మిగతావి కూడా ఈ రెండు రోజులు పాటు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీల్లో మిగిలిన వారు రెండు రోజులపాటు నిర్వహించే ఈ ఆధార్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎస్టీలకు ఆధార్ లేకపోతే సంక్షేమ పథకాలు నోచుకోరని గుర్తించి ఎమ్మెల్యే చొరవతో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేశామని ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తాహసిల్దార్ సిహెచ్ సుబ్బయ్య మాట్లాడుతూ రేషన్ కు సంబంధించి ఈ కేవైసీ చేసుకొని లబ్ధిదారులు ఈ నెలాఖరులోపు ఎక్కివైసీ చేసుకోవాలని కోరారు అలా చేసుకోకపోతే రేషన్ వచ్చే నెల నుండి నిలిచి పోతుందని తెలిపారు. కనుక మండలంలో వికేవైసీ చేసుకొని లబ్ధిదారులు ఆయా రేషన్ డీలర్ల వద్ద అయినా సరే ఈ-కేవైసీ చేసుకోవాలని కోరారు. ఈ ఆధార్ క్యాంపుకు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎస్టీలు పాల్గొన్నారు. టిడిపి నాయకులు రాజా గౌడ్ జితేంద్ర, వీఆర్వోలు నాగార్జున రెడ్డి, గుణశేఖర్, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, వెంకయ్య, మురళి, సురేంద్ర, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు కాకర్ల సురేష్ చొరవతో స్మశానంలో బోరు రిపేర్

విశాలాంధ్ర-కొండాపురం: ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ సూచన తోటి కొండా పురం మండలం ఆదిమూర్తిపురం గ్రామంలో వున్న స్మశానంలో బోర్ రిపేర్ చేపించిన మాజీ మండల తెలుగు యువత అధ్యక్షుడు జాగర్ల మూడి శ్రీనివాసరావు, అనంతరం ఆయన మాట్లాడుతూ 2017లో టీడీపీ అధికారంలో వున్నప్పుడు గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు జడ్పీ నిధులు నుంచి స్మశానం లో బోర్ వేయించటం జరిగింది కొంతకాలం బోర్ బాగానే పనిచే యడం జరిగింది. తర్వాత గత 5, 6 సంవత్సరాలు నుంచి బోర్ రిపేర్‌లో వుంది. గత ప్రభుత్వం లో ఎవ్వరు పట్టించు కొన్న పాపాన పోలేదు అని.. ఈ మధ్య కాలంలో గ్రామంలో ఎవరైనా చనిపోయిన స్మశానంలో నీళ్లకు చాలా ఇబ్బందులు పడి వేలకు వేలు నీళ్ల ట్యాంకర్ లకు డబ్బులు ఇచ్చి నీళ్లు తెపించుకొని కార్యక్రమాలను జరుపుకొనే వారు అని, తెలియచేశారు. ఇక నుంచి ఎలాంటి ఇబ్బంది వుండదు అని మాట్లాడటంతో గ్రామస్థులు అందరు కూడా ముక్త కంఠంతో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని, గ్రామ నాయకుడు అయినా జాగర్లమూడి శ్రీనివాసరావును అభినిందించటం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం లో ఐతా వెంకటేశ్వర్లు, కొల్లా రామకృష్ణ, పాటిబండ్ల వేణు, ఇంకా గ్రామస్థులు పాల్గొనటం జరిగింది.

మండలవిద్యాశాఖ అధికారిగా కత్తి రవికుమార్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండల నూతన విద్యాశాఖ అధికారిగా కత్తి రవి కుమార్ శుక్రవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు సిబ్బంది శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాశాఖ పరిధిలో ఉన్న అన్ని సమస్యలను పూర్తి స్థాయిలో సమన్వయము చేసుకొని పరిష్కరిస్తామని, మండలంలో ఉన్న యూనియన్ నాయకులకు తెలియజేయడం జరిగినది. నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి అన్ని కార్యక్రమాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసి విద్యా శాఖ అభివృద్ధి చెందేలా చూస్తామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాదవరావు, కమల్ కుమార్, ఉపాధ్యాయులు, మండల కార్యాలయం సిబ్బంది మరియు మండల విద్యాశాఖ అధికారి 2, తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం తదితరులు పాల్గొనడం జరిగినది.

ఆర్యభట్ట ఉపగ్రహం.. స్వర్ణోత్సవ సంబరం

విశాలాంధ్ర-కొండాపురం: ఇస్రో తయారుచేసిన తొలి ఉపగ్రహం ఆర్యభట్ట. ఈ ఉపగ్రహ ప్రయోగం 1975 ఏప్రిల్ 19న నిర్వహించారు. అంటే ఈ ప్రయోగం నిర్వ హించి 2025 ఏప్రిల్ 19 నాటికి 50 ఏళు పూర్తికాను న్నాయి. ఇస్రో 1969 ఆగస్టు 15న బెంగళూరు కేంద్రంగా ఏర్పడింది. అప్పటికి మన దేశం నుంచి ఉపగ్రహాలను అంతరిక్షం లోకి పంపే సామర్థ్యం ఇస్రోకు లేకపోవడంతో 1972లో సోవియట్ యూనియన్‌తో ఒప్పందం కుదుర్చుకుని 1975 ఏప్రిల్ 19న ఆర్యభట్ట ఉపగ్రహాన్ని సోవియట్ యూనియన్ లోని కాపుస్తిన్ యార్ అంతరిక్ష వాహక ప్రయోగ కేంద్రం నుంచి కాస్మోస్ 3ఎం ఉపగ్రహ వాహక నౌక సాయంతో అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రవేశపె ట్టడం జరిగింది. ఎక్స్ రే ఆస్ట్రానమీ, ఏరోనోమీ, సోలార్ న్యూట్రాన్ మరియు గామా కిరణాల అధ్యయనం ఉద్దేశంతో ఆర్యభట్ట ప్రయోగం చేపట్టడం జరిగింది. కక్ష్యలో 5 రోజులు పరిభ్రమణం చేసిన ఈ ఉపగ్రహం విద్యుచ్ఛక్తి లో లోపం కారణంగా పనిచేయడం మానేసింది. 358 కిలోల బరువు కలిగిన ఆర్యభట్ట ఉపగ్రహం 26 ముఖాలను కలిగి ఉంటుంది. భూమి నుండి ఎక్కువ దూరం- ఆపోజి 620 కిలోమీటర్లు, భూమి నుంచి దగ్గర దూరం- పెరిజీ 562 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఇస్రో తయారుచేసిన మొదటి ఉపగ్రహానికి ఆర్యభట్ట పేరును అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ సూచించినట్లు సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి తెలియజేస్తున్నారు.

కావలి అభివృద్ధే నా ధ్యేయం: ఎమ్మెల్యే దగుమాటి

విశాలాంధ్ర-కావలి: కావలి అభివృద్ధే తన ధ్యేయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడించారు. శుక్రవారం కావలి పట్టణంలోని 39వ వార్డులో ఇంటింటికీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఇంటింటికీ వెళ్లి వార్డులోని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అప్పటికప్పుడు తీర్చగల సమస్యలను తక్షణమే పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్య మీది, పరిష్కారం నాది అనే నినాదంతో కావలి పట్టణంలోని ప్రతి వార్డులో పర్యటిస్తూ ఉన్నానని తెలిపారు. 39వ వార్డు ఎక్స్ టెన్షన్ ఏరియాలో ఉందని, అనేక సమస్యలు పేరుకొని పోయి ఉన్నాయని తెలిపారు. ఇక్కడ ఎక్కువగా విద్యుత్ సమస్యలు కనిపిస్తున్నాయని, రెండు నెలల్లో లో ఓల్టేజ్, ఇతర విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, టిడిపి కావాలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

షటిల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా కావలి పట్టణంలోని జవహార్ భారతి కాలేజీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. క్రీడలను ప్రారంభించిన ఆయన సరదాగా కాసేపు షటిల్ ఆడారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. గెలిచినప్పుడు ఒదిగి ఉండాలని, ఓడినప్పుడు కృంగిపోకుండా తిరిగి విజయం కోసం ప్రయత్నించాలని క్రీడాకా రులకు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఒత్తిడిని తగ్గించుకోవడానికి కాసేపు

ఆటలు ఆడాలన్నారు. చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా షటిల్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు.

సోషల్ మీడియా మాయలో పడి చదువులు పాడు చేసుకోవద్దు

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచన

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: పరీక్షలలో ఫెయిల్ అయినంత మాత్రాన నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విద్యార్థులకు హితోపదేశం చేశారు. కొడవలూరు మండలం రాజుపాళెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియా లాంటి మాడ్రన్ టెక్నాలజీ పట్ల అప్రమత్తంగా వుండాలని సూచించారు. అధ్యాపకులతో పాటు తల్లి తండ్రులు సైతం పిల్లల మానసిక స్థితి హావభావాల పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. పిల్లలతో గడిపేందుకు తల్లిదండ్రులు సమయం కేటాయించాలని కోరారు. విద్యార్థులలో నైతికత పెంపొందించే దిశగా విద్యా బోధన చేయాలని అధ్యాపకులకు సూచించారు. తల్లితండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ చదువుల్లో రాణించి ఉన్నత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ గుణశేఖర్, ప్రఖ్యాత నేపథ్య గాయని సునీత, కొడవలూరు జెడ్పిటిసి పసుపులేటి సరోజనమ్మ, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురవుతున్న చెత్త తయారీ కేంద్రం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండల కేంద్రంలోని చెత్త తయారీ కేంద్రం (సాల్ట్ వేస్ట్ మేనేజ్మెంట్) రోజు రోజుకు అక్రమణకు గురవుతుంది, వివరాలకు వెళితే గత ప్రభుత్వాల్లో కలువాయి సర్వేనెంబర్ 914లో 5.50 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు అయితే చెత్త తయారీ కేంద్రానికి 2.75 సెంట్లు భూమి కేటాయించరు,లక్షలు ఖర్చుపెట్టి కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు, అప్పుడు నుండి ఇప్పుడు దాకా వినియోగంలో రాకపోవడంతో, భూ కబ్జాదారులు ఇప్పుడు తయారీ కేంద్రం కూడా ఆక్రమిస్తున్నారు, ఈ సాల్ట్ వెస్ట్ మేనేజ్మెంట్ కూడా ముళ్ళ చెట్లపొదులులో ఉండిపోయింది, ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం చెత్త నుండి సంపద తయారు చేయాలని చూస్తుంటే, దీనికి విభిన్నంగా కలువాయి ఉంది, ప్రతిరోజు గ్రామం నుండి, తరలిస్తున్న తడి చెత్త పొడి చెత్త, ఎక్కడ డంపు చేస్తున్నారో ఎవరికి తెలియని విషయం, ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఆక్రమణకు గురవుతున్న చెత్త తయారీ కేంద్రాన్ని, ఆక్రమణలు తొలగించి, వినియోగంలోకి తీసుకోరావాలని, గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

రివర్షన్ పొందిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-కందుకూరు: గతంలో హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా పిఎస్ హెచ్ఎంలుగా స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొంది తిరిగి ఎస్జిటిలుగా రివర్షన్ పొందిన ఉపాధ్యాయుల సమావేశం నేడు కందుకూరు సిపిఐ ఆఫీసులో జరిగినది ప్రస్తుతం విడుదల చేసిన ఎస్జీటీ బదిలీల సీనియారిటీ జాబితాలో రివర్షన్ పొందిన ఉపాధ్యాయుల సీనియారిటీని వారు రివర్స్ పొందిన తేదీని పరిగణలోకి తీసుకొని బదిలీల సీనియారిటీ జాబితాలో చివరన జూనియర్ గా చూపిస్తున్నారని దీనివలన ఎంతో సీనియర్స్ మైన మాకు బదిలీలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఒక పాఠశాలలో సర్ ప్లస్ పోస్టు ఉంటే మాకన్నా జూనియర్స్ ఉన్నప్పటికీ మమ్ములనే జూనియర్ గా పరిగణిస్తున్నారని తెలియజేశారు. రివర్షన్ పొందే సమయములో ఆర్థికంగా నష్టం జరుగు తున్నప్పటికీ ఆరోగ్య మరియు కుటుంబ కారణాల రీత్యా మేము రివర్షన్ వచ్చినప్పటికీ ప్రభుత్వము ఇచ్చిన జీవో ప్రకారము న్యాయబద్ధంగా చట్టబద్ధంగా వచ్చామని తెలియజేశారు. కనుక మాకు ఈ బదిలీలలో మేము ఎస్జీటీగా మొదట చేరిన తేదీ నుంచే మా సీనియారిటీని పరిగణలోకి తీసుకొని బదిలీల సీనియారిటీ జాబితాలో మా పేర్లు చేర్చి న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ సమావేశంలో రివర్స్ పొందిన ఉపాధ్యాయులు ముప్పూరు మాల్యాద్రి జల్లి తిరుమలరావు రాచపూడిశంకర్ షేక్అబ్దుల్లా ఎం కొండయ్య బిటిఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కల్లగుంట మోహన్ రావు ఎస్టియు నాయకులు పోకూరి మాలకొండయ్య లు పాల్గొన్నారు

కామెడీ ఎంటర్ టైనర్ "మజాకా" ఈ ఆదివారం మీ జీ తెలుగులో!

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ఎప్పుడూ ముందుండే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో వచ్చేస్తోంది. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు సాగర్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మజాకా' సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో రాజేష్ దండా నిర్మించిన కామెడీ ఎంటర్టైనర్ 'మజాకా' ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!ఈ సినిమా కథ విశాఖపట్నంలో సాధారణ జీవితాన్ని గడిపే కృష్ణ (సందీప్ కిషన్), అతని తండ్రి వెంకట రమణ (రావు రమేష్) చుట్టూ తిరుగుతుంది. కృష్ణకు పెళ్లి సంబంధాలు కుదరకపోవడంతో వెంకట రమణ మొదట తాను వివాహం చేసుకుని తర్వాత కృష్ణకు వధువును చూడాలనుకుంటాడు. కృష్ణకు మీరా (రీతూ వర్మ) పరిచయమవుతుంది, అదే సమయంలో వెంకట రమణకు యశోద (అన్షు సాగర్) కలుస్తుంది. వారి జీవితాలు ఎలా మారతాయి, మీరా యశోద ఎందుకు కలవాల్సి వస్తుంది, వారి వివాహాలు ఎలా జరుగుతాయనే విషయాలు తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే మజాకాసినిమాని మీరూ మిస్ కాకుండా చూసేయండి.

వక్ఫ్ బోర్డు చట్ట సవరణను వ్యతిరేకిస్తూ 21న ముస్లిం జెఏసి భారీ ర్యాలీ

విశాలాంధ్ర-కావలి : కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ, ముస్లిం ఆస్తులను స్వాధీనం చేసుకునే కుట్రలో భాగమేనని ముస్లిం జెఏసి నాయకులు ఆరోపించారు. ఈ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ ఈనెల 21 సోమవారం ఉదయం 9 గంటలకు కావలి పట్టణంలోని జెండా చెట్టు వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్లో శుక్రవారం జేఏసీ నాయకులు షేక్ నషీర్ అహ్మద్, ఎంబి ఎఫ్ రెహమాన్, షేక్ షారుక్, వామపక్ష నాయకులు లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఈ హక్కును కాలరాయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు.ఈ చట్టంలో ముస్లిం నేతలను వక్ఫ్ బోర్డు సభ్యులుగా చూపించడం కేవలం మొసలి కన్నీరు కార్చడమేనని ఇది ముస్లిం మత ఆస్తుల పట్ల కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని వారు దుయ్యబట్టారు. బాబ్రీ మసీదు కూల్చివేత నుండి మొదలుకొని ఆర్టికల్ 370 రద్ద, ఎన్ఆర్సి వంటి చట్టాలను అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా బాపిస్టు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ బాపిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ 21వ తేదీ సోమవారం నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జెఏసి కమిటీ నాయకులు జమీర్, జిలానీ, మహబూబ్ బాషా,ఎస్డీ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి రూ.10 వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కావలి : పట్టణానికి చెందిన పేద విద్యార్థిని సాయి ప్రియకు కావలి పట్టణం ప్రముఖ వ్యాపారవేత్త , సంయుక్త సేవా సంస్థ సభ్యులు వేలూరు జయచంద్ర నాయుడు నేడు వారి కార్యాలయంలో రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత వేలూరు జయచంద్ర నాయుడు , సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత వేలూరు జయచంద్ర నాయుడు మాట్లాడుతూ సాయి ప్రియ చిన్న వయసులోనే తన తండ్రిని కోల్పోయిందని ,అప్పటి నుండి ఆమే తల్లి బట్టలు కుట్టి కుటుంబాన్ని పోషిస్తూ సాయిప్రియను ఎంసిఎ వరకూ చదివించారని తెలిపారు.సంయుక్త సేవాసంస్థకు సాయిప్రియ గురించి తెలియడంతో దాతల సహకారంతో సాయి ప్రియకు అవసరమైన సర్టిఫికెట్స్ ఇప్పించేందుకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర కృషి చేస్తూ ఉన్నాడని తెలిపారు. సాయిప్రియకు తను 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు.

భయంతో బిక్కు బిక్కు మంటున్న చౌదరిపాలెం వాసులు.!

బుడంగుంట కాలనీలో నిరుపయోగంగా ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్

విశాలాంధ్ర-కావలి : చౌదరిపాలెంలో కూలేందుకు సిద్ధంగా ఉన్న నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ దెబ్బతిన్న పిల్లర్లు మండవ శ్రీనివాసులు కంటు రమేష్ శిధిల ట్యాంకులతో పొంచి ప్రమాదం నివాసాల మధ్య కూలేందుకు సిద్ధంగా ఉన్న ట్యాంకులు ప్రమాదమని తెలిసినా పట్టించుకోని అధికారులు. నాడు గ్రామాలకు నడిబొడ్డున ప్రజల దాహార్తి తీర్చిన ఓవర్ హెడ్ ట్యాంకులు నేడు శిధిల వ్యవస్థకు చేరి నిరుపయోగం గా మారి ప్రమాదకరంగా ఉన్నాయి. నివాసాల మధ్యన కూలేందుకు సిద్ధంగా ఉన్నా ట్యాంకులతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. కావలి మండలంలోని చౌదరిపాలెం లో కూలేందుకు సిద్ధంగా వాటర్ ట్యాంక్ ఉండగా బుడంగుంట ఇందిరమ్మ కాలనీలో ట్యాంకు లో నీళ్లు నింపితే నీళ్లు ఉబ్బుతూ ప్రమాదకరంగా ఉండటంతో ట్యాంక్ నిరుపయోగంగా మారింది. అలాగే బుడంగుంట లో గ్రామంలో గ్రామానికి నీరు అందిస్తున్న వాటర్ ట్యాంక్ పిల్లర్లు దెబ్బతిని కూలేందుకు సిద్ధంగా మారడంతో గ్రామస్తులు ట్యాంక్ పరిసర ప్రాంతాలకు రావడానికి భయాందోళన చెందుతున్నారు.చౌదరిపాలెంలో నివాసాల మధ్య 70 సంవత్సరాల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంక్ పిల్లర్లు పూర్తిగా దెబ్బతిని కూలేందుకు సిద్ధంగా ఉండటంతో గ్రామంలో మరో వాటర్ ట్యాంకు నిర్మించి ప్రారంభించారు. కానీ నాటి నుండి నేటి వరకు శిథిలా ట్యాంకు తొలగించకపోవటంతో ఎప్పుడు కూలి నివాసాల పైన పడుతుందో నని ఆ ప్రాంతవాసులు ఆ ప్రాంత వాసులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ విషయం పై అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లనా పట్టించకపోవడం లేదని ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం వాటిల్లితే గాని పట్టించుకోరా అంటూ అధికారులు పాలకులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అధికారులు పాలకులు స్పందించి మండలంలో శిధిల వ్యవస్థలలో నిరుపయోగంగా ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు గుర్తించి తొలగించాలని గ్రామీణ ప్రాంత వాసులు కోరుతున్నారు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవటం లేదు మండవ శ్రీనివాసులు (చౌదరిపాలెం)70 సంవత్సరాల నాటి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పిల్లర్లు దెబ్బతిని కూలేందుకు సిద్ధంగా ఉండటంతో నూతన ట్యాంక్ నిర్మించారు. కానీ నివాసాలపై ట్యాంక్ కూలుతుందని దాన్ని తొలగించాలని అనేకమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవటం లేదన్న విమర్శలు వెళుతున్నాయి ట్యాంకు కూల్చివేసి గ్రామస్తులకు రక్షణ కల్పించాలని కంటూ రమేష్ బాబు (చౌదరి పాలెం) ట్యాంకు పిల్లర్లు పూర్తిగా దెబ్బతిని ఉండటంతో చిన్నపాటి గాలులు వీచిన పై ట్యాంక్ కులే ప్రమాదం ఉంది పాలకులైన చోరవ తీసుకుని ట్యాంక్ ను కూల్చివేయాలి.,